## ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్


ప్రభుత్వభూముల వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

**న్యాల్‌కల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్గి, డప్పూర్, వడ్డి గ్రామాల శివారులోని ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం రెవిన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఆయా గ్రామాల పరిధిలోని ప్రభుత్వ భూముల వివరాలను కలెక్టర్ క్రాంతి డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డిని అడిగి తెలుసుకుని సదరు భూములను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు.

కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, మండలంలోని ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## దేవాలయాల భూముల సేకరణ సరికాదు

### -కలెక్టర్‌కు సూచించిన మాజీ సర్పంచ్‌లు

**న్యాల్‌కల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్గి, డప్పూర్, వడ్డి గ్రామాల శివారులోని చారిత్రాత్మక దేవాలయాలు భూములను నిమ్జ్ పరిశ్రమల కొరకు సేకరణ చేయడం సరికదని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ భూములను పరిశీలించేందుకు వచ్చిన సందర్భంగా మల్గి గ్రామ తాజా మాజీ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు మారుతి యాదవ్ ఆయా గ్రామాల ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్‌కు వివరించారు. మల్గిలోని నవనాథ్ సిద్దేశ్వర ఆలయ అభివృద్దికి గతంలో ప్రభుత్వం 35 ఎకరాలు కేటాయించి ఆలయ అభివృద్దికి చేయుత అందించినట్లు గుర్తు చేశారు. శ్రీ మల్లికార్జుస్వామి ఆలయ ఆదీనంలో 8 ఎకరాల భూమి ఉందని పేర్కొన్నారు. ఆలయ భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయడం సరికాదని, హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలల్సిన అవసరం అధికారులపై ఉందని గుర్తు చేశారు.


ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి పొన్నం

### గౌరవెల్లి పెండింగ్ పనుల పూర్తికి

## రూ. 437 కోట్లు మంజూరుకు క్యాబినెట్ ఆమోదం

**హుస్నాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని పంట పొలాలతో సస్యశ్యామలం చేసేందుకు రాష్ట్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. కరువు కాటకాలతో అల్లాడుతున్న ప్రజలకు సాగునీరు అందించేందుకు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన గౌరవెల్లి ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ. 437 కోట్లు విడుదల చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి, ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ తెలిపారు. క్యాబినెట్ నిర్ణయంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. పెండింగ్ పనులను పూర్తిచేసేందుకు నిధులు కేటాయించేందుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తోపాటు క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. క్యాబినెట్ సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు.

**ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం...**

అక్కన్నపేట మండలం గౌరవెల్లిలో నిర్మిస్తున్న ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు గురువారం రూ. 437 కోట్లు విడుదల చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో హుస్నాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, మండల అధ్యక్షులు బంక చందు, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, నాయకులు చిత్తారి రవి, వెన్న రాజు, బురుగు కిష్టస్వామి, అక్కు శ్రీనివాస్, పున్న సది, వల్లపు రాజు, సరోజన ఉన్నారు.

### నిమ్జ్ ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి


నిమ్జ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**ఝరాసంగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నిమ్జ్ ప్రాంతాలను గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. నిమ్జ్‌లో ప్రముఖ కర్మాగారాలైన వెబ్ టెక్నాలజీకి సంబంధించిన నూతన కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరిశ్రమకు కేటాయించిన భూమి వివరాలను రెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సారవంతమైన భూములను నిమ్జ్‌తో కోల్పోతున్నామని, రెండవ విడత తమ గ్రామాల్లో చేపట్టవద్దంటూ ఎల్గోయి గ్రామ రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి వినతి పత్రం అందచేశారు. నిమ్జ్ కొరకు భూములు కోల్పోయిన రైతులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని చిలేపల్లి గ్రామానికి చెందిన వారు కలెక్టర్‌తో విన్నవించుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఓ రాజు, నిమ్జ్ ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, రవీందర్, బిక్షపతి, వెబ్ టెక్నాలజి అధికారఉలు, నాయబ్ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

**లింగంపల్లి రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్**

**మునిపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగంపల్లి రెసిడెన్షియల్ హాస్టల్, పాఠశాల, కళాశాలలను గురువారం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతిగృహంలో సమస్యలు ఉంటే తనదృష్టికి తేవాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, వార్డెన్‌లకు సూచించారు. విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ధర్నా చేయడంపై వసతి గృహం అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ ఉపాధ్యాయినిగా మారి పలు ప్రశ్నవేసి జవాబులు రాబట్టారు. కళాశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ రాజు, ప్రిన్సిపాల్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

### బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా

## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని సీపీ డా॥అనురాధ సూచించారు. ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ జూలై 1 నుంచి 31 వరకు నెలరోజుల పాటు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ నెల రోజులలో 143 మంది రెస్క్యూ చేసి వారి తల్లిదండ్రులకు, బంధువులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. బడి ఈడు పిల్లలు బడులలో ఉండేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాష్ట్ర,దేశాభివృద్ధి యువతపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్టుమెంట్, ఎడ్యుకేషన్, చైల్డ్, హెల్త్‌తోపాటు వివిధశాఖల అధికారులు, సిబ్బందితో నెల రోజుల పాటు రిస్క్యూ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. అపరేషన్‌లో 143 మందిలో మగపిల్లలు 121, అడపిల్లలు 22 మందిని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్లిలలను వారి తల్లిదండ్రులు, బంధువులకు అప్పగించినట్లు వివరించారు. బాలకార్మికులతో పనిచేయించుకుంటున్న 11 మంది యజమానులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బాలకార్మికులతో ఎక్కడైనా పని చేయిస్తున్నట్లు తెలిసిన కనబడిన వెంటనే డయల్ 100, సిద్దిపేట సీపీ కంట్రోల్ రూమ్ నంబర్ 8712667100 సమాచారం అందించాలన్నారు.



మాట్లాడుతున్న అనురాధ

# బాల్యమంటే నవ్వుల దొంతర..ఆటపాటల పరంపర

### మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి
### 47 మంది బాల కార్మికులకు విముక్తి

**మెదక్ అర్బన్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

ఆపరేషన్ ముస్కాన్ బృందం దాడుల్లో 47మంది బాల కార్మికులకు విముక్తి కలిగిందని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాలమంటే ఒక నవ్వుల దొంతర.. ఆటపాటల పరంపర అన్నారు. చాలా కుటుంబాల్లో సహజమైన బాల్యాన్ని, ఆ బాల్యపు వికాస క్రమాన్ని బతుకు దెరువే ఓ బండ బరువై నిర్ధాక్షిణ్యంగా బంధీ చేస్తోందని అన్నారు. బడికి వెళ్లాల్సిన బాలలు కష్ట తరమైన పనుల్లో కష్టపడటం సమాజాభివృద్ధికి ఆటంకమి అన్నారు. బాల కార్మిక సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం వివిధ చర్యలను చేపుడుతున్నా, ఇది సామాజిక, ఆర్థిక సమస్యతో ముడిపడి ఉందని, దీన్ని రూపుమాపేందుకు మెదక్ జిల్లా ఆపరేషన్ ముస్కాన్ పోలీస్ బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, సఖి సెంటర్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ బృందం దాడుల్లో కిరాణం షాపుల్లో, మెకానిక్ షాపుల్లో, హోటళ్లలో పనిచేస్తూ, వదిలేయబడిన పిల్లలు, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు, బాల కార్మికులకు పనిచేస్తున్న పిల్లలను గురితనంచి 47 మంది బాలురను పట్టుకొని సంబంధిత అధికారుల ద్వారా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించామని తెలిపారు. అలాగే బాలలను పనిలో పెట్టుకున్న వారిపై ఒక కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇందులో బాలురు 47 మంది ఉన్నారని, చిన్నపిల్లలు వెట్టి చాకిరికి గురికాకుండా వారి మోహంలో చిరునువ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. ప్రజలు ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్నా, లేక వారితో బలవంతంగా పని చేయించినా, ఒంటరిగా బాధపడుతున్న బాలలను చూసినప్పుడు, ఆశ్రయం అవసరమైన, తప్పిపోయిన, వదిలివేయబడిన బాలలను చూసినప్పుడు, శారీరకంగా, మానసికంగా, లైంగిక దోపిడీకి గురవుతున్న బాలలను చూసినప్పుడు, హింసకు, బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు 1098 లేదా డయల్ 100, 112 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.


ఆపరేషన్ ముస్కాన్ బృందం దాడుల దృశ్యం

### ఆయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**జహీరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. గురువారం కోహీర్ మండలంలోని కొత్తూర్(డి) గ్రామంలో గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ఏర్పాటు చేసిన నర్సరీలో ప్లాంటేషన్‌కు సిద్ధంగా ఉన్న ఆయిల్ ఫాం మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా గ్రామంలో ఆయిల్ ఫాం మొక్కలు నాటారు. ఆయిల్ ఫాం సాగుతో రైతులకు కలిగే ప్రయోజనాలపై కలెక్టర్ వివరించారు. జిల్లాలో3వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగుకు లక్ష్యంగా తీసుకున్నామన్నారు. 9వందల ఎకరాలకు పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగిందని, 7వందల ఎకరాల్లో పంటను సాగు చేస్తున్నారన్నారు. ఉద్యానవన శాఖ చేపట్టిన సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకంలో వివిధ పండ్ల తోటల విస్తీర్ణం పెంచుట కొరకు 340 ఎకరాల్లో సాగుకు లక్ష్యంగా తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వరరావు, ఆర్‌డిఓ రాజు, కోహీత్ తహసీల్దార్ బాలశంకర్, మండల వ్యవసాయ అధికారి నవీన్, గోద్రెజ్ ఆగ్రోటెక్ జిల్లా ఆమోదిత కంపెని ప్రతినిధులు స్వీటీ , పవన్‌కుమార్ పాల్గొన్నారు.

### గౌరారం ఎస్ఐ శివకుమార్ సస్పెన్షన్

**వర్గల్, ఆగస్టు 1 (ప్రభాతవార్త):** సిపిఎ నిబంధనలను అతిక్రమించి క్రమ శిక్షణ రహితంగా ప్రవర్తిస్తూ అవినీతికి పాల్పడిన గౌరారం ఎస్ఐ జె.శివకుమార్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్.బి.అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ శివకుమార్ అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఐజిపి మల్టీజోన్-1, రాజన్నజోన్-3 ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి గురువారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. పోలీస్‌శాఖలో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, క్రమశిక్షణ రహితంగా విధులు నిర్వహించే అధికారులను,సిబ్బందిని ఉపేక్షించేదిలేదని పోలీస్‌కమిషనర్ అనురాధ పేర్కొన్నారు.

### వనదుర్గమ్మను దర్శించుకున్న బుల్లి తెర నటులు


వనదుర్గమ్మను దర్శించుకుంటున్న బెల్లి తెర నటులు, దర్శకులు

**పాపన్నపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని గురువారం బుల్లి తెర నటులు, దర్శకులు చిరంజీవి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న చిరంజీవిని ఆలయ మర్యాదల తో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా చిరంజీవి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చిరంజీవికి ఆశీర్వచనలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఈ టివి మేనేజర్ నాగరాజు, నవీన్, శ్రీనివాస్, జగన్మోహన్‌రెడ్డి, రోమేశ్వరరావు, సోమలింగం, బాబాయి అశోక్, సుధాకర్, మహేష్, ప్రసాద్ పోచయ్య తదితరులు ఉన్నారు.

### కుబుతండాలో నీటి ఎద్దడి

**నాగల్‌గిద్ద, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుబుతండాలో గిరిజనులు తాగునీటి ఎద్దడితో సతమతమవుతున్నారు. తండాకు మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో నీటి ఎద్దడి నెలకొందనితండా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి సమస్యలపై పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేదని తండా వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తండాలో నీటి ఎద్దడిని పరిష్కరించాలని తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు.


కుబతాండాలో ట్యాంక్ వద్ద నీటి కోసం తంటాలు పడుతున్న మహిళలు

## పాఠశాల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర వసతి గృహ మరమతులకు ప్రతిపాదనలు సిద్ధచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. వసతి గృహంలోని తరగతి గదులు, వంటగది, భోజనశాల, డార్మెంటరీలను తనిఖీచేసిన అదనపు కలెక్టర్ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట జిల్లా పరిషత్ బాలుర వసతి గృహాన్ని, ఇతర ప్రభుత్వ భవనాలను సందర్శించడం జరిగిందని, శిథాలావస్థలో ఉన్న భవనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లల భాగంగా సంబంధిత ఇంజనీర్ల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేసి మరమ్మత్తులు చేయించి ఉపయోగంలోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని, విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాలలోని తరగతి గదిలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను ఆయన పరీక్షించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రణాళిక బద్దంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, రామాయంపేట తాసిల్దార్ రజిని, మండల విద్యాశాఖ అధికారి నీలకంఠంతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### కక్కరవాడలో ఘనంగా బోనాల సంబరాలు

**ఝరాసంగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండలంలోని కక్కరవాడ గ్రామంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని గురువారం గ్రామ దేవతలకు బోనాలను ఊరేగించారు. గ్రామంలోని మహిళలు తమ ఇండ్ల వద్ద అందంగా బోనాలను ముస్తాబు చేసుకుని గ్రామకూడలికి చేరుకుని గ్రామస్థులు సామూహికంగా పటాకులు కాలుస్తూ నృత్యాలు చేస్తూ భక్తి శ్రద్దలతో గ్రామంలోని పురవీధుల గుండా బోనాలను ఊరేగిస్తూ అమ్మవారి ఆలయాలకు చేరుకుని బోనాలను సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామస్థులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని దుర్గమ్మ ఆలయంలో భక్తులు వేడుకోవడం కానవచ్చింది. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బోజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, నర్సింలు, జగదీశ్వర్, హనుమంతరెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


కక్కరవాడలో బోనాలను ఊరేగిస్తున్న భక్తులు

## మనూర్‌లో ఎండు గంజాయి స్వాధీనం

### -పోలీసుల అదుపులో ఒకరు-పరారీలో ముగ్గురు

మనూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త: గట్టు చప్పుడు కాకుండా రవాణాకు సిద్దంగా ఉంచిన గంజాయిని మనూర్ పోలీసులు గురువారం తెల్లవారు జాము స్వాధీనం చేసుకుని ఒకరిని అదుపులోకి తీసుకోగా మరో ముగ్గురు పరారయినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలంలోని రానాపూర్ తండాలో అక్రమంగా 21 కిలోల ఎండు గంజాయి రవాణా చేసేందుకు సిద్దంగా ఉంచగా సమాచారం అందుకున్న మనూర్ పోలీసులు రవాణాకు సిద్దంగా ఉంచిన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అదే తండాకు చెందిన ఒక వ్యక్తితో పాటు దుదుగొండ, బోరంచ గ్రామాలకు చెందిన మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.

# చెరువులు, కుంటల భద్రత చర్యలు చేపట్టాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

హెచ్ఎండిఎ పరిధిలోని జిల్లాలోని మర్కుక్, ములుగు, వర్గల్ మండలాల్లోగల చెరువులు, కుంటలకు సంబంధించిన భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం రెవెన్యూ, నీటి పారుదల, భూసర్వే అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హెచ్ఎండిఎ పరిధిలోని జిల్లాలోగల 3 మండలాల్లో మొత్తం చెరువులు, కుంటలను సర్వే అధికారులు, భూ విస్తీరణ రికార్డులను పరిశీలించి మ్యాప్‌లను సిద్దం చేయాలన్నారు. సంబంధిత శాఖ అధికారులు చెరువులు, కుంటల ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. గ్రామ పంచాయతీలలో వాటి భూ సర్వే మ్యాప్ సర్వేనంబరులను గోడపై అతికించాలన్నారు. హెచ్ఎండిఎ అధికారుల మార్గదర్శకాల ప్రకారం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి వాటి భద్రత చర్యలపై చర్చించాలని అధికారులకు సూచించారు. అధికారులు సమన్వయంతో భద్రత చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్, ఎడి సర్వేలాంగ్ వినయ్‌కుమార్,కలెక్టరేట్ ఎవో రహమాన్, అయా మండలాల తహశీల్దార్లు, నీటిపారుల అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి



మెకానిక్ షెడ్‌ను పరిశీలిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ బృందం సభ్యులు

## 66 మంది బాలకార్మికులకు విముక్తి

### -23 మంది యజమానులపై కేసులు నమోదు

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు నిర్వహిస్తున్న ఆపరేషన్‌స్మైల్, ఆపరేషన్ ముస్కాన్‌ల శ్రమ ఫలితాలిస్తోంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూమలనే లక్ష్యంగా జనవరి మాసంలో ఆపరేషన్ స్మైల్, జులై మాసంలో ఆపరేషన్ ముస్కాన్ పేరుతో ప్రతి సంవత్సరం రెండు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బాలకార్మిక విముక్తికి ఈ కార్యక్రమాలతో ప్రయోజనాలు అందుతున్నాయన్నారు. జులై మాసంలో ఆయా శాఖలకు చెందిన (పోలీసులు, చైల్డ్ లేబర్, సిడబ్ల్యుసి, డిసిపియు, విద్యాశాఖ, చైల్డ్‌కేర్ ఇన్స్టిట్యూట్) బాలికార్మిక నిర్మూలన కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల పట్ల ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేస్తూ బాధ్యులను అభినందించారు. 63మంది బాలకార్మికులకు విముక్తి కల్పించినట్లు, 23మంది యజమానులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌పి వివరించారు. బాలకార్మికులను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని ఎస్‌పి హెచ్చరించారు. బాలకార్మికులు కానవస్తే చైల్డ్ లైన్ నంబర్ 1098కి కాల్ చేయాలని లేదా 100కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామి చేశారు.

## నాణ్యతా ప్రమాణాలతో మిల్లర్లు సిఎంఆర్ డెలివరి చేయాలి

**సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**


సీఎంఆర్ డెలివరీని ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, ఆగస్టు 1,ప్రభాతవార్త :** నాణ్యతా ప్రమాణాల ప్రకారం మిల్లర్లు సీఎంఆర్ డెలివరి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని వితలాపూర్‌లో గురువారం గోదామంలో పౌరసరఫరాల సంస్థకు కస్టం మిల్ బియ్యం(సీఎంఆర్) డెలివరీని ప్రారంభించి మాట్లాడారు. టెక్నికల్ అసిస్టెంట్‌లు నాణ్యత ప్రకారం బియ్యం స్వీకరించాలన్నారు.నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే బియ్యం తిరస్కరించాలన్నారు. వానాకాలం 2023-24లో 58.62 సీఎంఆర్ డెలివరీ చేసి ఇంకా 57.121 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉందన్నారు. యాసంగి 2023-24లో 31.34 శాతం సీఎంఆర్ డెలివరీ చేశారని ఇంకా 1,47,333 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉందన్నారు. రైస్ మిల్లర్లందరూ ప్రభుత్వ నిబంధనలకు లోబడి నాణ్యత ప్రమాణాలు పాటించి పౌరసరఫరాల సంస్థకు సీఎంఆర్ డెలివరీ చేయాలన్నారు. బాయిల్డ్ రైస్ మిల్లర్లు త్వరగా కస్టం మిల్ బియ్యం ఎఫ్‌సీఐకి డెలివరీ చేయాలన్నారు. అయన అయన వెంట డిఎస్ఓ తనూజ, అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

### తండాను సందర్శించిన అభియాన్ బృందం


కంది తండాలో మాట్లాడుతున్న భారత్ అభియాన్ బృందం

**కంది, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంది తండా లక్ష్మీనగర్ కాలనీలను హైద్రాబాద్‌లోని బేగంపేట సెయింట్ ప్రాన్సిస్ మహిళా కళాశాల ఉన్నత్ భారత్ అభియాన్ బృందం సభ్యులు గురువారం సందర్శించారు. తెలంగాణ ఉన్నత్ భారత్ అభియాన్ బృందంలో 60 మంది విద్యార్థులు, 23 మంది అధ్యాపకులు, ఇద్దరు బోధనేతర సిబ్బందితో పాటు పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి, కో-ఆర్డినేటర్ డి రూపాలిలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలపై సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి వివరించారు. పథకం ఉపయోగాలపై అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన 20 మంది పథకంలో నమోదు చేసేందుకు ఆసక్తి కనబర్చారు. చదువు యొక్క అవసరం, ఆవశ్యకతను ఒక పాట రూపంలో విద్యార్థినులకు వినిపించారు. సహజ ఎరువుల తయారీ, పెరటి తోట, మొక్కల పెంపకం గురించి విద్యార్థులు తండా వాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెయింట్ ప్రాన్సిస్ కళాశాల యూబీఎ కో-ఆర్డినేటర్ రూపాలి, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రముఖులు సురేష్ నాయక్ పాల్గొన్నారు.

### ప్రజల అవసరాల మేరకు తపాలా పొదుపు పథకాలు

**పెద్దశంకరంపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ప్రజల అవసరాలకు అనుగుణంగానే తపాలా శాఖలో మంచి పొదుపు పథకాలు ఉన్నాయని, సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పి ఎల్వి మురళికుమార్ అన్నారు. గురువారం సంగారెడ్డి డివిజన్ పరిధిలోని టెంకటి బ్రాంచ్ పోస్టఆఫీస్‌ను పోస్టల్ ఎస్పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పోస్టల్ ఎస్పి మాట్లాడుతూ తపాలా శాఖలో కుటుంబానికి భరోసానిచ్చే మంచి పొదుపు, బీమా పథకాలు ఉన్నాయన్నారు. గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ పాలసీలను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆయన కోరారు. వార్షిక ప్రీమియం రూ.555, రూ.755 ఒకసారి చెల్లిస్తే సంవత్సరం వరకు 10, 15 లక్షల యాక్సిడెంట్ రిస్క్ కవరేజి భీమా ఉంటుందని తెలిపారు. అలాగే సేవింగ్, రికరింగ్, సుకన్య సమృద్ధి అకౌంట్, గ్రామీణ తపాలా జీవిత బీమా వంటి మంచి పథకాలు ఉన్నాయని ఎస్పి వివరించారు. తపాలా ఉద్యోగులు కూడా రోజు సమయపాలన పాటించి గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తిరిగి పోస్టల్ పథకాలు ప్రజలకు వివరించి వారు వివిధ స్కీమ్‌లలో చేరేలా కృషి చేయాలని సూచించారు. పోస్టల్ ఎస్పి వెంట టెంకటి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ విజయ్ కుమార్; ఏబీపీఎం మురళిలు ఉన్నారు.



నియామకం పత్రం అందుకుంటున్న దృశ్యం

## ముదిరాజ్‌లను బిసి డి నుంచి బిసి ఏలోకి చేర్చాలి

**దుబ్బాక, ఆగస్టు 1, ప్రభాతవార్త :** దుబ్బాక ముదిరాజ్ సంఘం అధ్యక్ష ఎన్నికల సమావేశం గురువారం స్థానిక పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా మాడ బోయిన రాజు గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాజు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముదిరాజ్‌లను బీసీ డి నుంచి బీసీ ఏలోకి మార్చాలన్నారు. రిజర్వేషన్ల పరంగా ముదిరాజ్‌లకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ముదిరాజ్‌లను బీసీ డి నుంచి బీసీ ఏలో చేర్చే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా కేసగారి రాములు, భాస్కర్, శీను, మల్లేశం, రవి, మల్లయ్య, లస్మయ్య, నర్సంలు, యాదగిరి, బాలనర్సు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



నిరసన చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

**దుబ్బాక, ఆగస్టు 1, ప్రభాతవార్త :** శాసన సభలో బిఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యే సబిత ఇంద్రరెడ్డిపై సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలు చేసిన అనుచిత వ్యాఖ్యాలకు నిరసనగా గురువారం దుబ్బాక మున్సినల్ చైర్మన్ వనితాభూమిరెడ్డి అధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేసి వారి దిష్టిబొమ్మలను దహనం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డితో పాటు భట్టి విక్రమార్క వెంటనే మహిళ ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో పెద్ద యెత్తున అందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై తీర్పును స్వాగతిస్తున్నాం : ఎమ్మెల్యే

**నర్సాపూర్ ఆగస్టు 1. ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ పై సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. గురువారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 50 సంవత్సరాల పోరాట ఫలితమే ఈ విజయమని పేర్కొన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణ పై సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పుతో ఎస్సీ వర్గాలకు ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారుఈ మేరకు దీంతో అనేక మందికి ఉద్యోగ నియామకాల్లో విధ్యాసంస్థల అడ్మిషన్స్‌లలో మంచి అవకాశాలు లబిస్తాయన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణ తీర్పుతో ఎస్సీ వర్గాలకు ఎంతో మేలు కలుగుతుందని వారు మరింత అభివృద్ధి చెందె అవకాశాలు ఉంటాయని ఎమ్మెల్యే సునీతారెడ్డి వెల్లడించారు.

## వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**-దళిత యువతరత్న అవార్డు గ్రహీత ఉచ్చన్నగారి బాలయ్య**

**కొల్చారం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని దళిత యువతరత్న అవార్డు గ్రహీత ఉచ్చన్నగారి బాలయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఎమ్మార్పీఎస్ చేస్తున్న పోరాటంలో భాగంగా ఈ రోజు సుప్రీం కోర్టు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై ఇచ్చిన తీర్పు దళిత వర్గాల్లో ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. గత 30 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తున్నటువంటి ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ, అలాగే వివిధ సంఘాల్లో పోరాటం చేస్తున్న సంఘం నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వర్గీకరణపై విధివిధానాలు ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు మద్ధతు ఇచ్చినటువంటి అన్ని పార్టీలకు రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీల, ఎస్టీల ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్‌గారి కృష్ణ మాదిగ**

**కొల్చారం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్‌గారి కృష్ణ మాదిగ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ చేయాలని 30 సంవత్సరాల నుండి చేస్తున్న పోరాటం నేడు ఫలించిందని అన్నారు.

## అంతిమ విజయం మాదిగలదే

**వెల్దుర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు తీర్పుతో ఎమ్మార్పీఎస్ నాయకులు 30 సంవత్సరాల దండోరా ఉద్యమ కల నెరవేరిందని, ఇక అమలు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయిపేట యాదగిరిమాదిగ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాలు కాలయాపన చేయవద్దని, సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెప్పడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆలస్యం కాకుండా అమలు చేయాలని, అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగిన అలుపెరుగని ఉద్యమం ఫలితంగానే తీర్పు వచ్చిందని, అంతిమ విజయం మాదిగలదే అన్నారు. 30 ఏళ్ల సుధీర్ఘ ఉద్యమానికి అండగా నిలిచిన అన్ని పార్టీలకు, సంఘాలకు, ప్రజాస్వామికవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్**

**కొల్చారం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్ల పోరాటం ఫలించి నేడు ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు సమర్థించడంతో ఎస్సీ వర్గీకరణకోసం పోరాటం చేసిన ఎస్సీ, ఎస్టీ మేధావులు, యువకులు అందరికీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ అభినందనలు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పుకు నిండు అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ వెంటనే అమలు చేస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సహాయ సహకారాలు అందించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణపై హర్షం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు ఎస్సీ వర్గికరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం పట్ల మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎస్సీ ప్రజలు పోరాడుతున్నారని వారి కల నేడు తుది దశకు రావడం సంతోషంగా ఉందన్నారు. సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయ స్థానం ఉత్తర్వులను అమలు చేయాలని ఆయన కోరారు.

## ఆధ్యాత్మిక భావన అలర్చుకోవాలి

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక భావన అలర్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలోని శ్రీ సోమేశ్వరాలయంలో సతీమణి వాణితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు దంపతులను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించి నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సత్యనారాయణ, రామకిష్టయ్య, గంగా నరేందర్‌లు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేస్తూ పథకాలు కట్ : సిఐ

**సిర్గాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** గంజాయి సాగుచేసినా, సరఫరా చేసినా ప్రభుత్వ పథకాలను రద్దు చేయడం జరుగుతుందని కంగ్టి సిఐ, సిర్గాపూర్ ఎస్ఐలు హెచ్చరించారు. మండలంలోని వాసర్, చందర్‌నాయక్ తండా, బిబియా నాయక్‌తండా, సూర్య నాయక్ తండా, మున్యా నాయక్ తండాలలో రైతులు సాగు చేస్తున్న పంటలను పోలీసు అధికారులు పరిశీలించారు. రైతులు సాగు చేస్తున్న పంటలలో అంతర్ పంటగా గంజాయిని సాగు చేస్తున్నారోమే అన్న అనుమానాలతో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐలు మాట్లాడుతూ గంజాయిని సాగు చేసినా, రవాణా చేసినా చర్యలు తప్పవన్నారు. గంజాయిని సాగు చేస్తూ సదరు రైతు బంధును రద్దు చేయడంతో పాటు భీమా ఆపేయడం, కరెంటు సరఫరాను నిలిపివేయడం జరగడంతో పాటు కేసులు నమోదు చేస్తామని వారు హెచ్చరించారు.

### రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా హిమజ్యోతి

**రామాయంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రామాయంపేట పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా హిమజ్యోతి గురువారం పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి చేగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో హైదరాబాద్ జిల్లాలోని నాంపల్లి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న హిమజ్యోతిని ఇక్కడికి బదిలీచేశారు. ఈమేరకు కళాశాలలో పదవీ బాధనయతలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు.

## సుప్రీంకోర్టు తీర్పుతో బడుగులకు సమన్యాయం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచందర్‌గౌడ్**

**రామాయంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :** సుప్రీంకోర్టులో ఎస్‌సి, ఎస్టీ రిజర్వేషన్ తీర్పు వెలువడిన వెంటనే కాంగ్రెస్ పార్టీ స్వాగతించడం హర్షణీయమని, బడుగు, బలహీన వర్గాలకు సమన్యాం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రగౌడ్ తెలిపారు. గురువారం నాడు ఆయన ఇక్కడ మాట్లాడుతూ మాల,మాదిగ మరియు ఉపకులాల సోదరులు ఒకే తల్లి బిడ్డలవలె కలిసి మెలసి ఉండి, దళితజాతి అభివృద్ధి కోసం పాటుపడాలని, వారు ఆర్థికంగా రాజకీయంగా కలిసి అభివృద్ధి సాధించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రూ. 1.50 లక్షల రుణమాఫీ చేసి, రూ.2 లక్షలు రుణమాఫీ చేయబోతున్నందుకు సంతోషిస్తున్నామని, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రశంసిస్తున్నారని, గత 10 ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెయ్యక పోవడంతో రాష్ట్ర రైతులు తీవ్రంగా నష్టపోయామని బాధపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేయడంతో వారి సంతోషానికి అవధులు లేకుండాపోయాయని, రైతులు వచ్చి కృతజ్ఞతలు తెలియజేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని చెప్పారు. పార్టీ పెద్దలు తీసుకున్న రుణమాఫీ నిర్ణయం చాలా గొప్పనిర్ణయం, రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పెద్దఎత్తున సంక్షేమ పథకాలు చేపట్టడం, రాష్ట్ర మహిళ సోదరిమనులకు అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మామిడి సిద్దరాములు, తర్యా నాయక్, జహీరోద్దీన్, వెంకుగారి శ్రీధర్‌రెడ్డి, ఉసికె ప్రకాశ్, బైరాం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు విడతల్లో రైతులకు రూ.24.65 కోట్ల రుణమాఫీ

**రామాయంపేట మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్‌నారాయణ**

**రామాయంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రుణమాఫీ 2024లో భాగంగా రెండవ విడత రుణమాఫీ నిధుల విడుదలలో భాగంగా రామాయంపేట మండల వ్యాప్తంగా 1109 మంది రైతులకు రూ.11.04 కోట్ల రుణమాఫీ జరిగిందని రామాయంపేట మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్‌నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట మండల వ్యాప్తంగా రుణమాఫీ 2024 సంబంధించి మొదటి విడతలో 2615 మంది రైతులకు రూ.13.61 కోట్ల రుణమాఫీ నిధులు విడుదల కాబడినవన్నారు. మొత్తంగా మొదటి విడత మరియు రెండవ విడత కలిపి ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 3724 మంది రైతులకు రూ.24.65 కోట్ల రుణమాఫీ నిదులు వివిధ బ్యాంకులకు విడుదల చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వివిద సాంకేతిక కారణాల చేత రుణమాఫీ రానటువంటి రైతులు తమ ఫిర్యాదులను గాని సందేహాలను గాని మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించి తమ ఆధార్‌కార్డు వివరాలు అందించినట్లయితే రుణమాఫీ యొక్క స్థితిని తెలుసుకోవచ్చు కావున రైతులు రుణమాఫీ సంబంధించిన సందేహాల నివృత్తి కోసం మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి గ్రీవెన్స్ సెల్‌ను సంప్రదించాల్సిందిగా రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి వసంత సుగుణ పరిశీలించడం జరిగింది. రైతు నుండి అందినటువంటి ఫిర్యాదులను గాని సందేహాలను ఎప్పటికప్పుడు జిల్లా అధికారులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థులకు ప్లేట్లు, వంట సామాగ్రి అందజేత

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం పట్టణానికి చెందిన జాల లక్ష్మయ్య, పద్మాబాయి స్వచ్ఛంధ సంస్థ సభ్యులు జాల రవి, జాల శ్యాంలు విద్యార్థులకు ప్లేట్లు, వంట సామాగ్రీ అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ప్లేట్లు వంట సామాగ్రీ అందించడం హర్షం వ్యక్తం చేశారు. శాఖ పరమైన పనులపై వెళ్తుండగా విద్యార్థులకు ప్లేట్లు అందిస్తున్నారని తెలిసి ఇలాంటి మంచి కార్యక్రమానికి హాజరవ్వడం ఆనందంగా ఉందని ఎంపీడీవో దామోదర్ అన్నారు. జాల లక్ష్మయ్య పద్మాబాయి స్వచ్ఛంధ సంస్థ సభ్యులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా, ఉపాధ్యాయులు, పట్టణ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భిఆర్ఎస్ జిల్లా నాయకులు లక్ష్మారెడ్డి, సహకార సంఘం చైర్మన్ అంజిరెడ్డి, బాబు, రాధాకిషన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## 21వ రోజుకు చేరిన రైతుల నిరహార దీక్షలు

**నర్సాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** కొండ పోచమ్మసాగర్ సంగారెడ్డి రీచ్ 2 కాలువ నిర్మాణానికి భూములు కోల్పోతన్న రైతలకు న్యాయం చేయాలని కోరతూ 21 రోజులు నర్సాపూర్ అంబెద్కర్ చౌరస్తాలో రిలే నిరహార దీక్షలు చేస్తున్నారు. ఈ మేరకు దీక్షలు గురువారంతో 21 వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా రైతుల మాట్లాడుతూ ఈ కాలువ నిర్మాణం వల్ల భూనిర్వాసితుల రైతులకే నష్టం కాదు 56 గ్రామాల ప్రజలకు అభివృద్ధికి ఆటంకం కలుగుతందన్నారు. ఈప్రాంతం హైద్రాబాద్‌కు అతి సమీపంలో ఉన్నందున రాబో త్రిబుల్ ఆర్ రోడుడన లోపల ఉన్నందున భవిష్యతుత్లఓ పట్టణీకరణ చెంది వెంచర్లు వాణిజ్య సముదాయాలు, ఐటి కారిడార్‌లు ఏర్పడి గ్రామాలు గణనీయంగా అభివృద్ధి చెందుతాయన్నారు. ఈమేరకు భూముల మార్కెట్ విలువనుపెంచి సరైన ధరలు ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వం స్పందించి ఈ భూములకు సరియైన ధర నిర్ణయంచి భూనిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ దీక్షల్లో చెన్నాపూర్, చిన్నచింతకుంట గ్రామాల రైతులు నర్సింహ్మారెడ్డి, మహేశ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, రామకిషన్, మైసాగౌడ్,, బాలయ్య, పెంటయ్య రైతులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బుధవారం రాత్రి హైదరబాద్‌లోని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గానికి గత ప్రభుత్వం హాయంలో మంజూరైన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని, రిజిస్ట్రేష్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాలకు సంబందించిన జీవోలను అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో పాటు ఆయన సోదరుడు గూడెం మధుసుధన్‌రెడ్డి, కుమారులు గూడెం సందిప్‌రెడ్డి, గూడెం సంతోష్‌రెడ్డిలు సైతం సీఎం రెవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపదాస్ మున్షి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన దదువాయి పరమేశ్వర్ అప్పుల బాదతో గత నెల జూన్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. లిటిల్ సోల్జర్స్ ఫౌండెషన్ ప్రతినిధి నరేందర్ బిగ్‌బాస్ విన్నర్ పల్లవి ప్రశాంత్ దృష్టికి తిసుకెళ్లారు. స్పందించిన ఆయన గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.20వేల రుపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. శంకరమ్మ తన ముగ్గురు కుమార్తేలను సాకడానికి నానా కష్టాలు పడుతున్నారని, కనీసం తినడానికి తిండి లేక పిల్లలు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కౌలు రైతు దదువాయి పరమేశ్వర్ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, మహావిర్, శ్రీనివాస్, సాయిలు పాల్గొన్నారు.

## వృద్ధాల నిర్వహణపై అంతర్జాతీయ సదస్సు

**పటాన్‌చెరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** వ్యర్థాల నిర్వహణ- వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, ఐపీఎల్ అంతర్జాతీయ ఫోరమ్ 2024 పై 14వ అంతర్జాతీయ సదస్సును గీతం స్కూల్ ఆఫ్ బిజినేస్ నిర్వహించనుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులతో చర్యలు, విజ్ఞాన భాగాస్వామ్యాన్ని సులభతరం చేయడానికి ఈ యేడాది నవంబర్ 28 నుంచి డిసెంబర్ 1వ తేది వరకు ఈ సదస్సును హైబ్రీడ్ విధానంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యర్థాల నిర్వహణ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు సబంధించినటువంటి అనేక ఇతివృత్తాలు, వ్యర్థాలు,విధానాలు, నిబంధనలు, ఇంజనీరింగ్, సాంకేతికత, సామాజిక, వ్యాపారం, పరిశ్రమలు, వ్యవస్థాపకత వంటివి ఉంటాయని తెలిపారు. సదస్సులో భాగంగా కీలకోపన్యాసాలు, ప్లీనరీ, చర్చలు, ప్రత్యేక సాంకేతికత కార్యక్రమాలు, ప్యానెల్ చర్చలు వంటివి ఎన్నో ఉంటాయన్నారు. విద్యారంగ ప్రతినిధులు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమలలో పనిచేసే వారు, ప్రభుత్వ, ప్రవేటు సంస్థల ఉద్యోగులు, నియంత్రణ సంస్థల ప్రతినిధులు, ఆరోగ్య పరిరక్షణ సంస్థలు, ఇతర ఆసక్తి గల వారు సెప్టెంబర్ 15లోపు నిర్ధిష్ట ప్రవేశ రుసుము చెల్లించి వ్యక్తిగతంగా లేదా ఆన్‌లైన్‌ల సదస్సుకు హాజరు కావచ్చని, అలాగే కాన్పరెన్స్ ఈ-ప్రోసిడింగ్‌లను కూడ ప్రచురిస్తామన్నారు. ఈ సదస్సుతో పాటు స్కూల్ కాంగ్రెస్, హ్యాకథాన్, ఇండస్ట్రీ ఎక్స్‌పో, ప్రీ-కాన్ఫరెన్స్ డాక్టోరల్ వర్క్ షాప్‌ను నవంబర్ 27న నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం సదస్సు చైర్మన్ సాధన కే.ఘోష్ 9830044464, నిర్వాహకుడు డాక్టర్ పైనేల్ పీ.థోరన్ 8886785076లను సంప్రదించాలని సూచించారు.

## మిషన్ భగీరథ పూర్తయ్యేది ఎప్పుడు ?

**కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య**

**పటాన్‌చెరు, ఆగస్టు 1,ప్రభాతవార్త:** మిషన్ భగీరథ పూర్తయ్యేది ఎప్పుడని, త్వరగా పూర్తి చేయకుంటే నిరాహార దీక్ష చేస్తానని, రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ రోడ్లన్ని ధ్వంసం చేసి ప్రజలు నరయాతన అనుభవిస్తుంటే పాలకవర్గం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని, మిషన్ భగీరథ పేరుతో కాలయాపన చేస్తూ, ఇంటింటికి మంచి నీళ్ల ఇవ్వాలన్సిన పాలకవర్గం అవేమి పట్టించుకోకుండా సంవత్సరాల తరబడి మిషన్ భగీరథ పెరుతో సాగదీస్తూ వస్తుందని, దీంతో రోడ్లన్ని ధ్వంసమై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ కాంట్రాక్టర్లు ఇంత కాలయాపన చేయడంలో అంత్యర్యం ఎమిటని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైన పాలకవర్గం ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోని మిషన్ భగీరథ పూర్తిచేసి రోడ్లు నిర్మించాలని ఆమె కోరారు. లేని పక్షంలో నిరాహర దీక్ష చేస్తానని ఆమె హెచ్చరించారు.

## పిల్లలకు తల్లిపాలు తప్పనిసరి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** తల్లి పాలు పిల్లలకు తాగించడం శ్రేయస్కరమని అంగన్‌వాడి సూపర్‌వైజర్ అంజమ్మ అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా పుడతారని, నెల వారి టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ నాగరాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు రైతుబీమాను నమోదు చేసుకోవాలి

**నర్సాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** అర్హులైన రైతులందరు రైతు భీమాను నమోదు చేసుకోవాలని నర్సాపూర్ మండల వ్యవసాయాదికారి దీపిక అన్నారు. గురవారం నర్సాపూర్‌రైతు వేదికలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న ఏవో దీపిక మాట్లాడుతూ కొత్తగా పాస్‌బుక్ లు వచ్చినరైతులు గత ఏడాది రైతుభీమాను నమోదు చేసుకోని రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గత ఏడాది రైతు భీమాను నమోదు చేసుకోని రైతులు సుమారు 1458 మంది ఉన్నారని తెలిపారు. వీరిలో 18 సంవత్సరాలు నిండి 59 సంవత్సరాల వయస్సు గల వారుఅర్హులని ఈ వయసు కలిగి ఉన్న రైతులు ఈ నెల 5 వ తేదీ లోపల రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు భీమాకు దరకాస్తు చేపసుకోవాలని అనుకున్న రైతులు రైతుభీమా పారం, పట్టా పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్‌కార్డు, నామినీ ఆదార్ కార్డు లు తీసుకొని స్వయంగా మీ వ్యవసాయ విస్తీర్ణఅదికారి ని సంప్రదించి దరకాస్తు చేసుకోవాలని ఏవో దీపిక తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసకోవాలన్నారు.

### కంటోన్మెంట్‌కు ప్రత్యేక నిధులు విడుదల చేయాలి : రామక్రిష్ణ

**కంటోన్మెంట్, ఆగస్టు 1ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరు తూ కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జె.రామక్రిష్ణ రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ డిఈ రాజేశ్వరన్, అదనపు డిజి సోనమ్ యాం గోల్డ్‌లకు గురువారం ఢిల్లీలో వినతిపత్రం సమర్పించారు. సికిం ద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో కొత్త బిల్డింగ్ బైలాస్ పెండింగ్ సర్వీస్ ఛార్జీలు విడుదల చేయాలని బిఆర్ఎస్, బీపిఎస్ పథ కాలు అమలు చేయాలని, రక్షణ శాఖ భూములు, పక్కనఉన్న పౌర ప్రాంతాల్లో ఉన్న దేవాలయాలకు దారిని ఏర్పాటు చేయాలని, భూ మార్పిడి విధానాన్ని అమలు చేయాలని, ఏ 1, బి 4 రక్షణ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి పునరా వాసం కల్పించాలని, అభివృద్ధి పనులకు అదనపు నిధులు విడు దల చేయాలని, రెండు స్కైవేలకు రోడ్డు విస్తరణ వెడల్పును తగ్గించాలని రక్షణశాఖ డిజీలు దృష్టికి తెచ్చినట్లు ఆర్.కె. తెలిపారు.

### రాయల్ ఫ్లమ్స్ గ్రేటెడ్ కమ్యూనిటీ లేఔట్‌ను వీక్షించిన కార్పొరేటర్

**జీడిమెట్ల, ఆగస్ట్ 1, ప్రభాతవార్త**

గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలాజీ లేఔట్‌లో గల రాయల్ ఫ్లమ్స్ గ్రేటెడ్ కమ్యూనిటీ లేఔట్‌లో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి నాయకులు, 125 గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి వీక్షించడం జరిగింది. లేఔట్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై, లేఔట్ బిల్డర్ చేస్తున్న అన్యాయాలపై కమిటీ సభ్యులు కార్పొరేటర్‌కు వివరిం చారు. అనంతరం కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ ఈ సమస్యని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి త్వరలో దీనిపై పరిష్కారం చేయిస్తామన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా ఓబీసీ మోర్చా ప్రచార కన్వీనర్ మురళీకృష్ణ, బాలయ్య నగర్ బస్తీ అధ్యక్షులు నగేష్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**గన్‌ఫౌండ్రి ఆగస్టు1 ప్రభాతవార్త:**

గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని ప్యాలెస్ కాలనీలో సిసి రోడ్డు అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు టి.రాజాసింగ్, కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ బిస్వాలు శంఖస్థాపన చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్యాలెస్ కాలనీ అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులకు సు మారు 45లక్షల వ్యయంతో చేపట్టడం జరుగుతుంద న్నారు. కొత్త రోడ్డు నిర్మాణం మూలంగా స్థానికప్రజల సమ స్యలు తీరనున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఇ వేణుగోపాల్, లైన్ ఇన్‌స్పెక్టర్ కళ్యాణ్, స్థానికులు బజాజ్ కిషోర్, జ్ఞానేశ్వర్, వివేకనంద, నిర్మల్‌రాజ్, రాకేష్, శైలేందర్, రాజేష్, దీపక్‌సోలంకి, అజయ్, తుల్సన్, విజయ్‌సింగ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రమాదాల నివారణకు డ్రైవర్లు ఏకాగ్రతతో విధులు నిర్వహించాలి : అశోక్ కుమార్

**అడ్డగుట్ట, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు ఏకాగ్రతతో విధులు నిర్వహించాలని ఉత్తర మండలం అడిషనల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ పగడాల అశోక్ కుమార్, ఆర్టీసి సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖుస్రోషాఖాన్‌లు పిలుపు నిచ్చారు. గురువారం కంటోన్మెంట్ డిపోలో నిర్వహించిన ఆర్టీసి సికింద్రాబాద్ రీజియన్ ప్రమాదరహిత వారోత్సవాల ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసం గించారు. 30 సంవత్సరాల నుంచి ఎలాంటి ప్రమాదాలు చేయకుండా విధులు నిర్వహిసస్తున్న 14 మంది ఉత్తమ డ్రైవర్లకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజినల్ డిప్యూటీ ఆర్.ఎం.లు కవిత, సురేశ్ చౌహాన్, బీమ్‌రెడ్డి, డిపో మేనేజర్లు సుధాకర్ రావ్, హరి, మురళీధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, ఎం.ఎఫ్‌లు, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్‌లు పాల్గొన్నారు.

### ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందిస్తాం

**నార్సింగి, ఆగస్టు 1 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్, గండిపేట మండలాల పరిధుల్లోని ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు శక్తివంచన లేకుండా కష్టపడుతానని నూతన ఎంఇఓ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు. గురువారం రాజేంద్రనగర్ నూతన ఎంఇఓగా శంకర్ రాథోడ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇతను షాబాద్, ఫారుఖ్ నగర్ ప్రాంతాల్లో ఎంఇఓగా పని చేశారు. ఇప్పుడు రాజేంద్రనగర్‌లో బాధ్యలు తీసుకున్న తరువాత ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో బడుగు బలహీన వర్గాలు, నిరుపేదలు, దినసరి కూలీల బిడ్డలే చదువుతున్నారని తెలిపారు. ఈ వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకు వచ్చిందని, సర్కారు అమలు చేస్తున్న అన్ని పతకాలు పేద విద్యార్థులకు చేర్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా సర్కారు బడుల్లో సదువులు

## ఫలించిన కృష్ణమాదిగ కృషి : ముండ్రాతి కృష్ణ

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 1 (ప్రభాతవార్త):** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముండ్రాతి కృష్ణ అన్నారు. గురువారం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పొందుపర్చిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు మాదిగ, మాదిగ ఉపకులాలు అందుకోవడంలో నష్టపోయారని, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైన తీర్పు అన్నారు. వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్న మందకృష్ణ మాదిగ కృషి ఫలించిందన్నారు. వర్గీకరణ అంశంపైన కేంద్ర ప్రభుత్వం మద్దతు తెలపడంతోనే ఈరోజు సుప్రీంకోర్టులో సానుకూలంగా తీర్పు వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, నాయకులు ఉప్పరిపల్లి నాగభూషణం, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మని మహేష్, కార్యదర్శి ఉబ్బని ఆంజనేయులు, గజ్వేల్ అసెంబ్లీ కన్వీనర్ శనిగారి రమేష్, నాయకులు సల్ల శ్రీనివాస్, పొన్నాల కుమార్, కొక్కొండ నర్సింలు, కరుణాకర్, ప్రశాంత్, యాదగిరి, డాకని కుమార్, మహేష్, దత్తు, యాదగిరి, బిక్షపతి, ప్రభాకర్, రవి, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం దిష్టిబొమ్మ దహనం

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి మహిళ ఎమ్మెల్యేల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు చౌరస్తాలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి సిఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో మాదిగ, మాదిగ ఉపకులాల సంబరాలు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 1,ప్రభాతవార్త :** మంద కృష్ణమాదిగ మాదిగ మాదిగ ఉప కులాలకు జరుగుతున్న అన్యాయలపై ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తు వచ్చారని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. చట్టపరంగా సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ సాధించుకున్న శుభ సందర్భంగా గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ నగర్ నుంచి ర్యాలీగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాదిగ,మాదిగ ఉపకులాలు ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పెర్క పరశురామ్, మల్లిగారి యాదగిరి, లింగంపల్లి శ్రీనివాస్, జేరిపోతుల లక్ష్మణ్, స్వామాట్ ప్రకాష్, పొడిశెట్టి భూమయ్య, పెర్క పోచయ్య, బయ్యారం ఇస్తారి, గడ్డం రవి, పుట్ల యాదగిరి, జువన్న ప్రసాద్, పొన్నాల శివకుమార్, పెర్క బాబు, నరేష్, నర్సింలు, ధర్మనందు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అనుచిత వాఖ్యలపై బిఆర్ఎస్ నిరసన

**నర్సాపూర్ ఆగస్టు 1, ప్రభాతవార్త :** శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బిఆర్ఎస్ మహిళా శాసనసభ్యులు సబితారెడ్డి, సునీతారెడ్డిలపై చేసిన అనుచిత వాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అంతేగాక నర్సాపూర్ బస్టాండ్ ఎదురుగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దిష్టి బొమ్మలను దహనం చేశారు. ఈసందర్బంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విమ్రార్కలు లు రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళ శాసన సభ్యులను అవమాన పరిచేవిదంగా మాట్లాడం సరికాదన్నారు. నిండు సభలో మహిళలని చూడకండా వారిని అవమానపరినందుకు ఆ మాటలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిఫలన చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, యువ నాయకులు వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, మున్సిఫల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, మాజీ జడ్‌పిటీసి బాబ్య నాయక్, చౌటి జగదీశ్వర్, అమర్‌సింగ్ సంతోషమేఘమాల, మాజీ ఎంపిపిలు మంజుల కాశీనాథ్, వావిలాల నర్సింలు, కల్లూరి హరికృష్ణ, పట్టణ అధ్య క్షులు పంబల్ల బిక్షపతి, మండల అద్యక్షులు శేఖర్, రమణాగౌడ్, సారా రామా గౌడ్, సత్యంగౌడ్, సూరారం నర్సింలు, ఫేక్ హుస్సెన్, ఆంజనేయులు గౌడ్, గుంజరి ప్రవీణ్‌కుమార్, తాజా మాజీ సర్పంచ్‌లు గుండె శివకుమార్, దండు శ్రీశైలం, సేనాదిపతి, రవికుమార్, వెంకటేశ్‌గౌడ్, అశోక్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఎల్లమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, బిక్షపతిరెడ్డి, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన రమేశ్‌గౌడ్

**నర్సాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** కెంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను ఢిల్లీలో గురువారం బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ మర్యాధ పూర్వకంగా కళిశారు. ఈసందర్బంగా పాపగారి రమేశ్‌గౌడ్ కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కలిసి నర్సాపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి కృషి చేయాలని పేర్కొంటు నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామం నుండి ఇబ్రాహింబాద్ గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అదేవిదంగా కొండాపూర్ నుండి శేర్‌ఖాన్‌పల్లి గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణాలకు నిదులు మంజూరు చేయాలని కోరుతూ ఒక వినతి పత్రం సమర్పించారు. ఈసందర్బంగా కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సానుకూలంగా స్పందించి ఈ రోడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పాపగారి రమేశ్‌గౌడ్ తెలిపారు. ఈ సమయంలో బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ తో పాటు ఓబిసి నాయకులు ఆనంద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నందం దివాకర్ తదితరులున్నారు.

## పరిశుభ్రతతో రోగాలు దూరం

**మల్టీ జోనల్ మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రత పాటిస్తే రోగాలు దరి చేరవని వరంగల్ మల్టీ జోనల్ మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య తెలిపారు. సూరారం గ్రామానికి చెందిన ఇంటర్ విధ్యార్థి సోమవారం నాడు డెంగ్యూతో మృతి చెందిన విషయం తెలిసిందే. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు మూడవ రోజు గురువారం గ్రామంలో వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి సాయిసింధూ తెలిపారు. వైద్య శిభిరాన్ని అధికారి నాగయ్య పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో పర్యటించి గ్రామస్తులు అవగాహన కల్పించారు. నిల్వ ఉన్న నిటిని తొలగించాలని సూచించారు. ఫీవర్ సర్వే నిర్వహిస్తున్న వారు త్రాగే నిటిని కూడ పరిశీలించాలన్నారు. ఐదు రోజులకమించి జ్వరం ఉంటే ఆసుపత్రిలో చేరాలన్నారు. ఇంటర్ విధ్యార్థికి ర్యాపిడ్ పద్దతి చేసే డెంగ్యూ అని ప్రవేటు ఆసుపత్రివాళ్లు నిర్థారించారని, బాలుడికి డెంగ్యూ లక్షణాలు తక్కువగా ఉన్నాయన్నారు. డెంగి వస్తే బయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి వైద్య ఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. వైద్య శిభిరంలో 79 మందికి పరీక్షలు నిర్వహించగా 11 మంది జ్వరంతో బాదపడుతున్నారని, వారికి మందులు అందించామన్నారు. సిబ్బంది నిత్యం వెళ్లి వారిని పరిశీలిస్తారని తెలిపారు. 121 ఇండ్లలో దోమల మందు పిచికారి చేయించామని పంచాయతీ కార్యదర్శి నాంపల్లి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి విజయేందర్, రమేష్, వైద్య సిబ్బంది హృదయ్, నందిని, రమేష్, మురళి, వంశి, అజయ్ కుమార్, బాలనర్సమ్మ, మంజూల పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిజెపి హయాంలో పరిష్కారం

**-బిజెపి నేత అరుణ్‌రాజ్ శేరికార్**

**సిర్గాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** 30సంవత్సరాల పోరాటాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోది పరిష్కరం అయ్యేలా సహకరించారని బిజెపి నాయకులు అరుణ్‌రాజ్‌శేరికార్ అన్నారు. బిజెపి పార్టీ ఎవరికి శుత్రువు కాదని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ప్రజలు తప్పుదోవ పట్టించేలా బిజెపి అధికారంలోకి వస్తే అంబేద్కర్ విగ్రహాలను తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చేస్తారని రాజకీయ ప్రయోజనాల కొరకు తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. బిజెపి మూడవ మారు అధికారంలోకి రాగానే ఎస్సీ ఎస్టీ వర్గీకరణ చేసి చరిత్ర సృష్టించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మహిళలను అవమానపర్చేలా వ్యాఖ్యలు చేసిన సిఎం రేవంత్‌రెడ్డి భేషరతుగా మహిళలకు క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. గురువారం పట్టణంలోని కొత్తబస్టాండు సమీపంలో బిఆర్ఎస్ నాయకులు సిఎం దిష్టి బొమ్మను దగ్గం చేసి నిరసన వ్యక్తం చేశారు. శాసన సభలో సిఎం రేవంత్ రెడ్డి మహిళలకు క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయలక్ష్మి, శ్రావన్‌రెడ్డి, మ్యకం విఠల్, గోవర్ధన్‌రెడ్డి, రుక్మోద్దిన్, అజీమ్, చింటూ, సందీప్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

